

ఆర్‌కేపురం బీఆర్‌ఎస్ నాయకులతో కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కుర్మల్‌గూడ బంగారు మైసమ్మ బోనాల్లో డిప్యూటీ సీఎం భట్టి, మేయర్ పారిజాత తదితరులు



గుర్రంగూడలో బోనాల ఉత్సవాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, అందెల తదితరులు



నాగోల్‌లోని పోచమ్మ ఆలయం బోనాల ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్ తదితరులు

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎల్‌బీనగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్‌ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలిసి నియోజకవర్గ పరిస్థితిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగడుతూ ఉండాలని కేసీఆర్ సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పని తీరును ప్రజలకు వివరిస్తూ వారి వైఫల్యాలను ఎత్తిచూపాలని చెప్పినట్లు వివరించారు. రైతు రుణమాఫీలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇంకా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, తెలంగాణ ఉద్యమకారుల కమిటీ కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, జగన్మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ఎల్వోసీ అందజేత

సరూర్‌నగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ అంజిరెడ్డి కాలనీకి చెందిన జీ.అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మహేశ్వరం ఎమ్మెల్యే పీ.సబితారెడ్డి సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్వోసీని ఆదివారం బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కోఆప్షన్ సభ్యుడు జీ.రఘునందన్‌చారి, బీఆర్‌ఎస్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వినోద్‌నాయక్



అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా కుంట్లూర్ ఆర్ఎన్ఆర్ కాలనీకి చెందిన భూక్యా వినోద్‌నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'స్వచ్ఛదనం.. పచ్చదనం' ఏర్పాట్లు పూర్తి

- డివిజన్ల వారీగా నోడల్ ఆఫీసర్ల నియామకం

చాదర్‌ఘాట్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం సోమవారం మలక్‌పేట సర్కిల్-6 పరిధిలోని డివిజన్ల వారీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు ఐదురోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు మలక్‌పేట సర్కిల్-6 పరిధిలోని డివిజన్ల వారీగా నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు డీసీ జయంత్ తెలిపారు. సైదాబాద్ డివిజన్‌కు ఏఎంసీ మహ్మద్ అర్షద్, మూసారాంబాగ్ డివిజన్‌కు ఏఎంసీ టీ.మురళిమోహన్, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌కు సూపరింటెండెంట్ అబ్దుల్ గఫార్, అక్బర్‌బాగ్ డివిజన్‌కు సూపరింటెండెంట్ ఎండీ సాజిద్, ఆజంపుర డివిజన్‌కు సీనియర్ అసిస్టెంట్ జీ.నర్సింగ్‌రావు, చావుని డివిజన్‌కు సూపరింటెండెంట్ జీ.శ్రీకాంత్, డబీర్‌పుర డివిజన్‌కు గ్రేడ్-2 ఈఈ ఎస్.ప్రభాకర్‌ను నియమించారు.

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

చంపాపేట, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో పోచమ్మ అమ్మవారి నూతన ఆలయంలో ఈనెల 6నుంచి 12వరకు విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్‌గౌడ్ తెలిపారు. చాముండేశ్వరీ గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ అవధూత దత్తపీఠ ఆస్థాన విద్వాంసులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరణ్ గురూజీ నేతృత్వంలో ఈనెల 6న మంగళవారం ఉదయం గురుపూజ, హరిద్రా షోడశ గణపతిపూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, లక్ష్మీగణపతి హోమం, 7న మంగళవాయిద్య ఘోష, ప్రాత:కాలపూజలు, 8న రుద్రహోమం, ప్రదోశ పూజలు, 9న నవరత్న నవధాతున్యాసం, పోచమ్మఅమ్మవారి యంత్ర ప్రతిష్ఠ, 10న ఉదయం పోచమ్మఅమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, విజయ చాముండీ చండీహవనం, శిఖర ధ్వజస్తంభ సంప్రోక్షణ, 11న పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ, 12న సాయంత్రం పోచమ్మ అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వనాథ్‌గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పరిసర కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

సీపీఐకి గుండెకాయ ప్రజా నాట్యమండలి : యాదిరెడ్డి



ప్రజా నాట్యమండలి నిర్మాణ మహాసభలో మాట్లాడుతున్న యాదిరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): సీపీఐకి ప్రజా నాట్యమండలి గుండెకాయ అని ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా నిర్మాణ బాధ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి అబ్దుల్లాపూర్‌మెట్ మండలనిర్మాణ మహాసభ కుంట్లూర్‌లోని ఆర్ఎన్ఆర్ కాలనీలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ప్రజా నాట్యమండలి ప్రముఖ పాత్ర వహించిందన్నారు. ప్రజా పోరాటాల్లో పాటలతో పాటు కళారూపాల్లో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాలాచారి మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన రవీంద్రభారతీలో నిర్వహించనున్న ప్రజా కలల పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ..

ప్రజా నాట్యమండలి అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా సికిరాల శేఖర్, ఉపాధ్యక్షురాలిగా రానింగు సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా ముచ్చపోతు రాము, సహాయ కార్యదర్శిగా దాసరి భాస్కర్, కోశాధికారిగా పగడాల మహేందర్, దాదిమల్ల నారాయణ, రాంచందర్, పోచయ్య, నర్సింహ, మధు, భాస్కర్, లింగం, అంజి, మల్లేష్, వెంకన్న, విజయ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వైభవంగా బోనాల వేడుకలు

- బంగారు మైసమ్మను దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి
- గుర్రంగూడలో బండి సంజయ్ పూజలు

సరూర్‌నగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, కుర్మల్‌గూడ గ్రామాల్లో ఆదివారం జరిగిన బోనాల మహోత్సవాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుర్మల్‌గూడ 10వ డివిజన్‌లో జరిగిన బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని ఇక్కడి బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, టఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కేఎల్లార్, జడ్పీ మాజీ చైర్మన్ అనితాహరినాథ్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

భట్టికి కాసువాగు రైతుల వినతి

బంగారు మైసమ్మను దర్శించుకున్న అనంతరం భట్టికి నాదర్‌గుల్ కాసువాగు (సర్వే నంబర్.119) బాధిత రైతులు వినతిపత్రం అందజేశారు. తాము దశాబ్దాలుగా ఈ భూములను సాగు చేసుకుంటున్నామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు దళారీలు తమను మాయమాటలతో మభ్యపెట్టి, అనంతరం భయభ్రాంతులకు గురిచేసి లాక్కోవడానికి ప్రయత్నించారని వారు ఆరోపించారు. రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉన్న ఈ భూమిపై తమకే హక్కులు సంక్రమించేలా చూడాలని వారు భట్టిని కోరారు.



నందనవనంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ సుజాతానాయక్

గుర్రంగూడలో బండి పూజలు

గుర్రంగూడలో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొని పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొండా శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిడి మారుతిరెడ్డి, శివ, అరుణ్ పాల్గొన్నారు.

మేయర్ పారిజాతానర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితరులు గుర్రంగూడ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.



చింతలకుంటలో బోనాల ఉత్సవాల్లో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, వేములయ్యగౌడ్ తదితరులు

వనస్థలిపురం : ఆషాఢమాస బోనాల ఉత్సవాలు ఆదివారం వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలతో పాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

హయత్‌నగర్: నగరశివారు హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్‌లోని వినాయకనగర్‌కాలనీ, లెక్చరర్స్‌కాలనీ, ఎల్లారెడ్డి, హయత్‌నగర్ ఓల్డ్ విలేజీ, అన్మగల్ హయత్‌నగర్ పద్మావతి కాలనీ, పెద్దమ్మకాలనీ, బంజారాకాలనీ, ఇన్ఫర్‌మేషన్‌కాలనీ, కట్టమైసమ్మకాలనీ, బృందావన్‌కాలనీ, రాఘవేంద్రకాలనీలలో ఆదివారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డిలు పలు ఆలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. మండల కార్యాలయం వినాయకనగర్‌కాలనీ, లెక్చరర్స్‌కాలనీ, కట్టమైసమ్మకాలనీ ఆలయాల వద్ద పెద్ద ఎత్తున మహిళలు బోనాలను తీసుకవచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, తొట్టెల ఊరేగింపులు అందరిని ఆకట్టుకున్నాయి.

చంపాపేట: హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, దేవినగర్‌కాలనీ, వాంబేకాలనీలలో ఆదివారం పోచమ్మతల్లి బోనాల వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా దేవాలయాలను కార్పొరేటర్ సుజాతానాయక్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్ల ఊరేగింపుతో అమ్మవార్లకు మహిళలు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో రాజుగౌడ్, భాస్కర్‌నాయక్, రఘు తదితరులు పాల్గొన్నారు.



నాగోల్‌లోని మహాకాళి, పోచమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలనీవాసులు



సాహెబ్‌నగర్‌లోని ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం బోనాల ఉత్సవాల్లో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, గంగం శివశంకర్, యంజాల భిక్షపతి తదితరులు

మాదిగల దేవుడు మంద కృష్ణ : నర్సింహ

సరూర్‌నగర్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై అలుపెరుగని పోరాటం చేసి, సుప్రీంకోర్టు ద్వారా సానుకూల తీర్పు వచ్చేలా అహర్నిశలు కృషి చేసిన మంద కృష్ణ మాదిగల ఆరాధ్య దైవంగా మారారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు డీకే నర్సింహమాదిగ అన్నారు. ఆదివారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంద కృష్ణ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వర్గీకరణతో ఎస్సీ ఉపకులాలకు తగిన న్యాయం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్‌మాదిగ, అంజిమాదిగ, కృష్ణమాదిగ, సురేశ్‌మాదిగ, శ్రీనుమాదిగ, స్వామిమాదిగ, సంజీవమాదిగ, బీసీ సంఘం నాయకులు శంకర్, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.



మంద కృష్ణ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నర్సింహ తదితరులు



మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మలక్‌పేట ఎమ్మార్పీఎస్ నాయకులు

ఓల్డ్‌మలక్‌పేట: వర్గీకరణ తీర్పును హర్షిస్తూ ఆదివారం ఓల్డ్‌మలక్‌పేటలోని అంబేడ్కర్ లైబ్రరీలో మలక్‌పేట దళిత సేవా సంఘం నాయకుడు బుగుడాల బాబురాజు ఆధ్వర్యంలో ఆదివారం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ వల్ల అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, గడ్డం నరేందర్, బీజేపీ నాయకుడు చీపురు రాజారావు, కాంగ్రెస్ నాయకుడు చౌకి రవికుమార్, సంపత్, శ్రీకాంత్, శ్యామ్ శివరాజ్, జగన్ పాల్గొన్నారు.

'యువ వికాసం' మరిచిన సర్కార్

చాదర్‌ఘాట్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం మూసారాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి కమ్యూనిటీహాల్‌లో బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 7లక్షల మంది విద్యార్థులకిచ్చిన యువ వికాసం గ్యారెంటీ ఇంతవరకు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్, భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, మడిగెల లక్ష్మారెడ్డి, కొప్పుల దినేష్‌పటేల్, గౌర విజయకాంత్ పాల్గొన్నారు.

తప్పిపోయి చాదర్‌ఘాట్ పీఎస్‌కు చేరిన బాలుడు



చాదర్‌ఘాట్ పీఎస్‌లో చేరిన బాలుడు

చాదర్‌ఘాట్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): నాలుగేళ్ల బాలుడు తప్పిపోయి చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌కు చేరిన సంఘటన ఆదివారం జరిగింది. ఓల్డ్‌మలక్‌పేటలోని మహారాజ్ హోటల్ వద్ద నాలుగేళ్ల బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించాడు. స్థానికులు గమనించి బాలున్ని చేరదీసి వివరాలు అడగగా తన పేరు అజాన్(4) అని చెప్పాడు. మిగతా వివరాలు చెప్పలేకపోతుండడంతో స్థానికులు చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు బాలున్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాలుడు అజాన్‌కు సంబంధించిన తల్లిదండ్రులు, కుటుంబీకులు ఎవరైనా గుర్తించినట్లయితే చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌లో స్వయంగా సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

అంధ బాలికపై జరిగిన అత్యాచారంపై

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఇండియా రాష్ట్ర బ్రాంచి

సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

బర్కత్‌పుర, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల హాస్టల్‌లో 8ఏళ్ల అంధ బాలికపై జరిగిన అత్యాచార సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని పలు దివ్యాంగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దివ్యాంగుల సంస్థ అధికారులతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి రావని వారు స్పష్టం చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వీ.సీ వీరరాఘవన్, ప్రధాన కార్యదర్శి సారా ప్రవీణ్‌కుమార్‌గౌడ్, కార్యదర్శి జీ. అర్జున్, యూత్ విభాగం కార్యదర్శి కె. తిరుపతయ్య, వీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు, ఉపాధ్యక్షుడు అంజయ్య మాట్లాడారు. బాలికపై అత్యాచార సంఘటనకు సంబంధించి ప్రభుత్వం సరైనరీతిలో స్పందించడం లేదని ఇందుకు మంత్రి సీతక్క వ్యాఖ్యలే నిదర్శనం అన్నారు. అత్యాచారానికి గురైన అంధబాలికకు 50లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలికపై అత్యాచారం తర్వాత అంధుల హాస్టల్‌ను మూసివేశారని ఇది సరైంది కాదని వెంటనే బాలికల హాస్టల్‌ను పునర్‌ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అంధ బాలిక అత్యాచార సంఘటనను వెలుగులోకి తీసుకువచ్చిన ఆంధ్రజ్యోతి దినపత్రికకు వారు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగ సంఘాల నాయకులు నారాయణరెడ్డి, జీ. అర్జున్, అంజయ్య, గోవింద్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, గోపాల్‌రావు, యాదయ్యాయాదవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఇండియా తెలంగాణ బ్రాంచి ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌గౌడ్

నాగోల్ సాయినగర్‌లో వ్యక్తి అదృశ్యం



కొత్తపేట, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): నాగోల్ పీఎస్ పరిధిలో షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేసే వ్యక్తి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాకుండా అదృశ్యమయ్యాడు. ఎస్‌హెచ్‌ఓ ఎస్. సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ సాయినగర్‌లో ఉండే కైరంకొండ వివేక్(30)షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తున్నాడు. ఈనెల 2న రాత్రి 8గంటలకు అతడు కొత్తపేటలో స్నేహితుడిని కలిసి వస్తానని తల్లి మాలతితో చెప్పి బైకుపై వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. బంధువులను సంప్రదిస్తూ ఆమె అతడి ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఆదివారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొడంగల్‌లో బిల్‌కలెక్టర్ల మాయాజాలం

- వసూలు చేసిన పన్నులు మాయం
- గడ్డిఅన్నారం మార్కెట్‌లో భారీ అవకతవకలు
- నగదు పుస్తకాలు.. బ్యాంకు ఖాతాల మధ్య భారీ వ్యత్యాసం
- జిల్లాల్లో గ్రంథాలయ పన్నుల వసూళ్లలో తేడాలు
- అవకతవకలను బట్టబయలు చేసిన 'కాగ్'

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): కొడంగల్ మున్సిపాలిటీలో బిల్‌కలెక్టర్లు వసూలు చేసిన పన్నులు పెద్ద మొత్తంలో పక్కదారి పట్టాయి. అలాగే గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో నగదు పుస్తకాలకు, బ్యాంకు ఖాతాలకు అసలు పోలికే లేదు. ఏకంగా ఇక్కడ రూ. 9.27 కోట్లు వ్యత్యాసం కనిపించింది. ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సేకరించిన నగదు ట్రెజరీలోనే జమ కాలేదు. తాజాగా 2019 నుంచి 2023 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై 'కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)' ఇచ్చిన నివేదికను ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వివిధ ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవకతకలను బట్టబయలే చేసిన కాగ్ కొన్ని శాఖల తీరును తీవ్రంగా ఆక్షేపించింది. దుర్వినియోగమైన నిధులను తక్షణమే వడ్డీతో సహా రాబట్టి ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్‌లో 2019-20 ఆర్థిక సంవత్సరంలో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. మార్కెట్ కమిటీ ముగింపు నిల్వ- ప్రారంభ నిల్వల మధ్య భారీగా తేడాలు కనిపించాయి. అలాగే బ్యాంకు, ట్రెజరీ లెక్కల మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే క్యాష్ బుక్, పాస్ బుక్‌ల నిల్వల మధ్య కూడా భారీగా వ్యత్యాసాలను గుర్తించారు. ఇక్కడ నగదు పుస్తకం బ్యాంకు ఆఫ్ బరోడాలోని నగదు నిల్వల మధ్య రూ.9.27కోట్ల వ్యత్యాసం కనిపించింది. అలాగే బ్యాంకుల్లో ఉన్న మొత్తాన్ని సకాలంలో ట్రెజరీలో జమచేయడం లేదని దీని వల్ల నిధులు దుర్వినియోగమయ్యే అవకాశాలు ఉన్నట్లు కాగ్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ మున్సిపాలిటీలో బిల్‌కలెక్టర్ల మాయాజాలం బయటపడింది. 2020-21 సంవత్సరానికి సంబంధించి కొడంగల్ మున్సిపాలిటీలో రోజువారీ రసీదులు, రోజువారీ కలెక్షన్ రిజిస్టర్ పట్టికలు ఇతర రికార్డులను పరిశీలిస్తే అవకతవకలు బయటపడ్డాయి. మున్సిపాలిటీలో రోజువారీ సేకరించిన పన్ను మొత్తాలు ఖాతాలోకి తీసుకోకుండా సాధారణ నిధులకు జమచేసినట్లు చూపించారు. కానీ సేకరించిన మొత్తాన్ని ఖాతాలో జమ చేయలేదు చెల్లించలేదు. మున్సిపాలిటీలో ఆ ఏడాది మొత్తం రూ.35,61,873లు సేకరించగా ఇందులో 30,10,622లు మాత్రమే జమచేశారు. మిగతా రూ. 5,51,251లు జమ కాలేదు. దీనికి బాధ్యులైన బిల్‌కలెక్టర్లు నుంచి జరిమానా, వడ్డీ వసూలు చేయాలని ఈ మొత్తాన్ని జనరల్ ఫండ్‌కు జమచేయాలని కాగ్ సిఫారసు చేసింది. అలాగే వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సేకరించిన మొత్తం ట్రెజరీలో సర్దుబాటు చేయలేదు. ఆడిట్ పరిశీలనకు చలాన్ కాపీలు జతరపరచలేదు. ఇక్కడ రూ.1.12.157లు నిధులు దుర్వినియోగమైనట్లు కనుగొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, జరిమానా వేసి వడ్డీతో సహా వీటిని రాబట్టాలని కాగ్ సూచించింది. ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సేకరించిన నగదును ట్రెజరీకి జమ చేయలేదు. మార్కెట్ కమిటీ నగదు పుస్తకంతో పాటు, చలాన్‌లు, ట్రెజరీ పాస్‌బుక్‌ల పరిశీలించగా మొత్తం ఇక్కడ రూ.60,106 దుర్వినియోగమైనట్లు గుర్తించారు. ఈ మొత్తాన్ని రికవరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుని రికవరీ సొత్తును వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫండ్‌లో జమచేయాలని ప్రభుత్వానికి కాగ్ సిఫారసు చేసింది. ఇక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదాయాల్లో గ్రంథాలయ పన్నువాటలో జిల్లాల మధ్య విపరీత వ్యత్యాసాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా రంగారెడ్డిజిల్లాలో గ్రంథాలయ పన్నులు 94.80శాతం వసూలు కాగా వికారాబాద్‌జిల్లాలో అత్యల్పంగా పన్నువసూలు ఉంది. ఇక్కడ కేవలం 6.57శాతం మాత్రమే వసూలు ఉంది. దీనిపై అధ్యాయం చేసి ఒకే విధమైన ఫలితాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కాగ్ సూచించిది.

గ్రంథాలయ పన్ను వివిధ జిల్లాల్లో (ఆదాయం రూ.కోట్లలో)

జిల్లాపేరు	రావాల్సిన ఆదాయం	వచ్చిన ఆదాయం	శాతం
రంగారెడ్డిజిల్లా	రూ.17.81	రూ.16.88	94.80
మేడ్చల్ జిల్లా	రూ.17.20	రూ.12.46	72.45
వికారాబాద్‌జిల్లా	రూ.3.04	రూ.0.20	6.57

మనూలో జష్న్ ఏ ఆదాబ్



సాహిత్యోత్సవంలో ప్రదర్శన ఇచ్చిన కళాకారులు

హైదరాబాద్ సిటీ: మౌలానా ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఆదివారం జష్న్ ఏ ఆదాబ్ పేరుతో నిర్వహించిన సాహిత్యోత్సవం ఆహుతులను మైమరపింపజేసింది. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ ప్రొఫెసర్ అశోక్ చక్రధర్, నటుడు అమిత్ సియాల్, ఫైసల్ మాలిక్, మానురిషి చద్దా, జాతీయ అవార్డు గ్రహీత, కూచిపూడి నృత్యకారిణి యామినీరెడ్డితో పాటు అనేక మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మనూ వీసీ ప్రొ. ఐనుల్ హసన్, శాస్త్రవేత్త ప్రొఫెసర్ సయ్యద్ ఇ. హస్నైన్, తెలంగాణ జీఎస్టీ ప్రధాన కమిషనర్ సందీప్ ప్రకాష్, ఆదాయ పన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మితాలి మధుమిత, నవనీత్ సోనీ కున్వర్ రంజీత్‌సింగ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనూ వీసీ ప్రొఫెసర్ ఐనుల్ హసన్, అజ్మీషాకిరీల ఆధ్వర్యంలో 'డెక్కనీ ఉర్దూ మే ఫార్సీ కే అస్రాత్'పై చర్చా కార్యక్రమం జరిగింది.